# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 05-06-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **గుంటూరు జిల్లాలో నిర్వహించిన వనమహోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పాల్గొని మొక్కలు నాటారు.**
2. **రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అన్నారు.**
3. **రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.**
4. **రాష్ట్రంలో సంవత్సర కాలంలో 9 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామని ఐటీ శాఖ మంత్రి లోకేశ్ తెలిపారు.**
5. **శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరిగిన రహదారి ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు.**

==========================

ప్రపంచ పర్యావరణ దినత్సోవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా గుంటూరు జిల్లా అనంతవరం గ్రామంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినత్సోవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ పాల్గొని, స్థానిక పార్కులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రజలతో స్వచ్ఛ హరితాంధ్ర కోసం అడుగులు వేద్దాం.. ప్లాస్టిక్ భూతాన్ని తరమి కొడదామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ...

..వాయిస్...27 సెకన్లు

---------------------------

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలోని పాత్రునివలసలో జరిగిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 6 లక్షల మొక్కలు నాటడానికి చర్యలు చేపట్టామన్నారు.

మరోవైపు... పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు తెలిపారు. తిరుపతిలోని సీతమ్మనగర్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని

కమిషనర్ నారపురెడ్డి మౌర్యలతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం శాసన సభ్యులు పాత్రికేయులతో మాట్లాడుతూ,

..వాయిస్..29 సెకన్లు

---------------------------

రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడలోని ఎక్సైజ్ కాలనీలో పలు రహదారులకు స్థానిక సభ్యులు గద్దె రామ్మోహన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం శివనాథ్ పాత్రికేయులతో మాట్లాడుతూ, విజయవాడ రైల్వే స్టేషన్ ను ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం -పిపిపి విధానంలో అభివృద్ధి చేసేందుకు 850 కోట్ల రూపాయల నిధులతో నీతి ఆయోగ్ ఆమోదం తెలిపిందన్నారు. రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు మూడు ఏళ్లలో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

---------------------------

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2025 పేరుతో నెలరోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఏలూరు, పార్వతీపురంమన్యం, వైఎస్సార్ కడప జిల్లాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులు, ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. పల్నాడు జిల్లాలోని నాగార్జున సాగర్ వద్ద నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పాల్గొని .. మాట్లాడుతూ..

..వాయిస్...26 సెకన్లు

---------------------------

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో 9 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో 20 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పనపై సంబంధిత అధికారులతో ఆయన నిన్న సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. లక్షా 19 వేల 580 చిన్న, మధ్యతరహా పరిశ్రమల ద్వారా 13 వేల 895 కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయన్నారు. ఈ పెట్టుబడులతో ఏర్పాటు చేసే పరిశ్రమల ద్వారా 8 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు.

---------------------------

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పశ్చిమగోదావరి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు, కృష్ణా జిల్లాలలో పర్యావరణ ప్రాధ్యాన్యతను తెలిపేలా అవగాహనా ర్యాలీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు ఇతర అధికారులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో నిర్వహించిన ర్యాలీలో కలెక్టర్ జి.లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

..వాయిస్..27 సెకన్లు

---------------------------

శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జరిగిన రహదారి ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. జిల్లాలోని ఆత్మకూరు మండలం ఏఎస్ పేట క్రాస్ రోడ్డు వద్ద ఆటోను కారు ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఏడుగురికి గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. క్షతగాత్రులను చికిత్స కోసం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

మరోవైపు ఈ రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలోవ్యవసాయ పనులకు వెళ్తున్న కూలీలు మరణించడం ఆవేదన కలిగించిందన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

---------------------------

గత దశాబ్ద కాలంలో భారత్ అనేక రంగాల్లో గణనీయమైన మార్పులు సాధించింది. సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమం అనే అంశాల ఆధారంగా గత 11 సంవత్సరాలలో కీలక రంగాలలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై ప్రాంతీయ వార్తా విభాగం ప్రత్యేక కథనాలను అందిస్తోంది. ఇందులో భాగంగా విద్య, క్రీడా రంగాల పురోగతి గురించి ఈరోజు తెలుసుకుందాం.

..వాయిస్..35 సెకన్లు

---------------------------

దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పశ్చిమ దిశలో గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో రానున్న రెండురోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి జి. లక్ష్మీ పేర్కొంటూ..

..వాయిస్...21 సెకన్లు

---------------------------

తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్య నిఘా, భద్రతాధికారిగా కే.వీ.మురళీకృష్ణ ఈ ఉదయం తిరుమలలో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఆయన అనంతరం రంగనాయకుల మండపంలో బాధ్యతలు స్వీకరించారు.

=====================